MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
(UGC - AUTONOMOUS)

Report on
Awareness Programme on Disaster Management
29.07.2019

Submitted by : Lt. N. Naveen Kumar, MITS-NCC ANO

MITS-NCC conducted an Awareness Programme on **"Disaster Management"** in association with **"National Disaster Response Force (NDRF)"** at MITS campus. NDRF Special Deputy Collector Aswath Narayana Reddy was invited as a Special Chief Guest. He explained the brief history of NDRF establishment and the act of "disaster management 2005". One of the force persons explained how to protect the people during a disaster like cyclone, and fire accidents with practical demonstrations. In every practical session, the NCC cadets participated to learn the rescue techniques voluntarily. The Principal Dr.C.Yuvaraj motivated the students to utilize the techniques to save the people, to save the life of the needy during disasters and natural calamities. All NCC, NSS, and MSR club students participated in the awareness program.

Press Clips:

ప్రకృతి వైపరీత్యాలపై విద్యార్థులకు అవగాహన అవసరం

★ ఎస్‌డీఆర్‌ఎఫ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అశ్వత్‌నారాయణరెడ్డి

మదనపల్లి, జూలై 29: ప్రకృతి వైపరీత్యాలు దేవుని రూపం, మానవతా తప్పిదం వలన వస్తాయని జాతీయ విపత్తు ప్రతిస్పందన శక్తిబృందం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అశ్వత్‌నారాయణరెడ్డి తెలిపారు. సోమవారం మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులకు ప్రకృతి వైపరీత్యాలపై అవగాహన కల్పించారు. ఎన్‌డీఆర్‌ఎఫ్ చట్టం దేశంలో 2005లో ప్రవేశపెట్టారని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయంలో సహాయ చర్యలలో పాల్గొని ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా జాతీయ విపత్తు ప్రతిస్పందన శక్తి బృందం కాపాడటం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రకృతి ప్రకోపంతో వరదలు, భూకంపాలు వస్తాయని, రెండవది మానవ తప్పిదాలైన అగ్నిప్రమాదం, రోడ్డుప్రమాదాలు, భవనాలు కూలిపోవడం, తొక్కిసలాటలో మరణాలు జరుగుతాయన్నారు. వీటిపై అవగాహన పెంచుకుని మనలను మనం రక్షించుకోవటంతోపాటు చుట్టుపక్కల వారిని కూడా రక్షించేందుకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న టెక్నాలజీతో ప్రమాదాలను ముందుగానే తెలుసుకుని కొన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారని, తుఫాను ఏర్పడే సమాచారాన్ని టెక్నాలజీ ద్వారా ప్రజలకు

మిట్స్‌లో జరిగిన ప్రకృతి వైపరీత్యాల అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎస్‌డీఆర్‌ఎఫ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అశ్వత్‌నారాయణరెడ్డి

ముందుగానే తెలపడం ద్వారా ప్రజలు అప్రమత్తమవటంతో ప్రాణ, ఆస్తినష్టం కొంతమేర తగ్గుతోందన్నారు. మిట్స్ ఎన్‌సీసీ, మిట్స్ విద్యార్థులకు ప్రకృతి వైపరీత్యాలు జరిగినపుడు, ఆ తర్వాత ఎలాంటి ప్రథమ చికిత్సలు చేసుకోవాలనే అంశంపై ప్రాక్టికల్‌గా చేసి చూపించారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ కృష్ణారెడ్డి, 10వ బెటాలియన్ జాతీయ విపత్తుల ప్రతిస్పందన శక్తిబృందం ఇన్స్పెక్టర్ మహేష్‌పాల్, మిట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ యువరాజ్ ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడిన సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో 10వ బెటాలియన్ జాతీయ విపత్తుల ప్రతిస్పందన శక్తిబృందం సభ్యులు, మిట్స్ ఎన్‌సీసీ, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

విపత్తుల పరిస్థితుల్లో ప్రతిస్పందించాలి

డిప్యూటి కలెక్టర అశ్వత్‌నారాయణరెడ్డి

కురబలకోట, జులై 29 (ప్రభాతవార్త): ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రాణ,ఆస్తి నష్టాల నివారణకు ప్రతిస్పందించాలని చిత్తూరు విపత్తులశాఖ డిప్యూటీ కలెక్టర్ అశ్వత్థనారాయణరెడ్డి అన్నారు. సోమవారం మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మిట్స్, ఎన్‌సిసి ఆధ్వర్యంలో ప్రకృతి వైపరీత్యాల నుంచి ఎన్‌సిసి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్‌డిఎఫ్‌ఆర్ గుంటూరు టీమ్ కమాండర్ ఇన్స్పెక్టర్ మహేష్‌పాల్ విద్యార్థిని, విద్యార్థులకు అగ్నిప్రమాదాలు, వరదలు సంభవించి నప్పుడే ప్రజలను ఏ విధంగా రక్షిం చాలో ప్రయోగాత్మకంగా వివరించారు.

అనంతరం ఎన్ సిసి విద్యార్థులచే ప్రాక్టీస్ చేయించారు. ఈ కార్యక్రమంలో మిట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, ఎన్‌సిసి అధికారి, కోఆర్డినేటర్ రాజు, ఎన్‌డి ఆర్‌ఎఫ్ టీమ్ సభ్యులు ఎన్‌సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

Tue, 30 July 2019
https://epaper.vaartha.com/c/41948906